
# ధనవంతుడు & లాజరు

## మానవుని ఆత్మ

భాగం - 3

పాఠము-14



బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

# బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము - 14

# ధనవంతుడు & లాజరు

### మానవుని ఆత్మ  భాగం - 3

**ముఖ్య గమనిక:** **ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబులు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.**



గత రెండు పాఠ్యంశాలలోను పరిశుద్ధ గ్రంథం ప్రకారం మానవుని ఆత్మ నశిస్తుంది మరియు మరణిస్తుంది అని మరియు ఆ మానవులు ఆత్మను స్వాధీన పరచుకొని కలిగియుండలేదు గాని మనమే ఆత్మయై యున్నాము, మనము మరణించినపుడు మన ఆత్మలు (మనమే) మరణిస్తుంది. అన్న విషయాలను మనం స్పష్టంగా అర్థం చేసుకున్నాం ఈ సత్యములను పరిశుద్ధ గ్రంథం నుంచి గ్రహించియున్నాం క్రింది వాక్యంలో.

**యెహెజ్కేలు: 18:4**

**"మనుష్యులందరు నా వశములో ఉన్నారు, తండ్రులేమి కుమారులేమి అందరును నా వశ ములో ఉన్నారుబీ పాపముచేయువాడెవడో వాడే మరణము నొందును".**

మరొక్క వాక్యం కూడా చదువుకుందాం

**కీర్తనలు. 22:29**

**"భూమిమీద వర్థిల్లుచున్నవారందరు అన్నపానములు పుచ్చుకొనుచు**

**నమస్కారము చేసెదరుతమ ప్రాణము కాపాడుకొనలేక మంటిపాలగువారందరు ఆయన సన్నిధిని మోకరించెదరు"**

పరిశుద్ధ గ్రంథం యందు వున్న వాక్య భాగాలలో నిర్దేశించిన వైరుధ్య వాక్యాలను ధ్యానించుకున్నాం **భాగం.2** లో. చివరిగా ఇప్పుడు ధనవంతుడు మరియు లాజరు లను గూర్చిన వాక్య భాగాలను ధ్యానించుకొని వెళ్దాం.

వాక్యం చదువుకుందాం.

**లూకా. 16:19-31**

**(బైబిలు నందు పూర్తిగా చదువుకుందాం)**

ఈ రోజు మనం ఈ వేధ భాగం నుంచి క్రైస్తవులందరు ప్రాముఖ్యంగా ఉపయోగించు రెండు ఉపదేశములు తెలియ పరచు అర్థములను ధ్యానించుకుందాం.

ఆ ఉపదేశం మరణించిన తరువాత ఆత్మ యొక్క స్వభావము లేక తత్వము మరణించనదిగా అమరత్వం కలిగియుంటుంది మరియు నరకం యొక్క ఉనికి శాశ్వత మైన హింస కలిగిన ప్రదేశంగా దేవునిచే ఏర్పరచ బడినదిగా ఉన్నది అని.

**కావున ఇది అనగా ధనవంతుడు నరకంలో ప్రవేశిస్తాడని మరియు ఆ బీధ బిచ్చగాడైన లాజరు పరలోకానికి వెళ్తాడని సాధారణమైన ఆలోచనను కలిగియున్నారు.**

కాని ఇదే అధ్యాయం 22 వ వాక్యంను పరీక్షించి మనం చదివినట్లైతే ఆ దరిద్రుడు మరణించి దేవదూతల చేత అబ్రహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొని పోబడెను

**అబ్రహాము రొమ్ము దేవుడు నివసించు పరలోకమా?**

ఈ యొక్క వాక్య భాగం యేసు ప్రభువు ద్వారా వివరించబడిన సాహిత్యమైన సంఘటనగా వ్యాఖ్యానించ బడినది అన్న ఉద్దేశం కల్గి చెప్పుచున్నది. దరిద్రుడుగా వుండడమే పరలోకమునకు మార్గమైతే ఇది మాత్రమే కాదు గాని దరిద్రత కల్గిన వ్యక్తి శరీరమంతా పుండ్లు (కురుపులు) నిండి యుండాలి మరియు ఆ కురుపులను కుక్కలు కూడా వచ్చి నాకుతుండాలి.

**ఇదే పరలోకానికి వెళ్ళే మార్గమా?**

కాని వాక్యం 20, 21 మరియు 24 లో ధ్యానించినట్లైతే దాని వివరణ యొక్క వెలుగులో స్పష్టముగా తెలియపరచున్నది. ఇది అసైద్ధాంతికమైన సాహత్య భాష విధానం అని పరిగణించుటకు


అది ఎలానో ఇప్పుడు మనం చదివిచూద్దాం.

**లూకా. 16:20**

**"లాజరు అను ఒక దరిద్రుడుండెను. వాడు కురుపులతో నిండినవాడై ధనవంతునియింటి వాకిట పడియుండి"**

ఇచ్చట లాజరు అను ఒక దరిద్రుడు ధన వంతుని ఇంటి వాకిట పడియున్నాడు. ఇదే అతనికి చిరకాల స్థాన అమరికగా కనబడు చున్నది. ధనవంతుడు తనకు మిగిలి నటువంటి ఆహారమును తన బల్ల యెద్ద నుంచి అతనికి పడవేస్తాడు .

**ఊహించండి!**



**ఈ రోజుల్లో యే ధనవంతుడు తన ఇంటి వాకిట్లో ఈ విధమైనటువంటి విధాన్నాన్ని కలిగియున్నాడు.?**

అయితే ఈ ధనవంతుడు ఇప్పటి వరకు చెడ్డ వాడిగాను మరియు మరణించి నరకానికి వెళ్ళాడని నమ్ముచున్నారు.

తరువాత భాగం చదువుకుందాం.

## లూకా. 16:21 లో


**“అతని బల్లమీదనుండి పడు రొట్టెముక్కలతో ఆకలితీర్చుకొన గోరెనుబీ అంతేకాక కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను”.**

మన చుట్టూ ఉన్న దరిద్రులను మరియు కుష్టరోగులను మనం చూస్తాం–కొంత మంది కాళ్ళు లేకుండా మరియు చేతులు లేకుండా గాయాలు కలిగి వుంటారు ఇలాంటి దరిద్రులలో గాని లేక కుష్టరోగులలో గాని కచ్చితంగా ఎక్కడైనా యే ఒక్కడైనా తన కురుపులను కుక్కలు వచ్చినాకడానికి అనుమతిస్తున్నాడా.?

**ఇది చాలా గోప్ప అప్రతిష్టమైనది, అగౌరవమైనది!**

కావున లాజరును గూర్చినటువంటి సంఘతులు పేర్కోనబడినవి అక్షరాల సాధ్యం కాదు!!

అయితే ఈ సంఘతుల భావమేమి? ఈ పాఠ్యధ్యానంలో తరువాత దీని గూర్చి చూద్దాం.



**లుకా. 16:24**

**“తండ్రివైన అబ్రాహామా, నాయందు కనికరపడి, తన వ్రేలికొనను నీళ్లలోముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము నేను ఈ అగ్నిజ్వాలలో యాతనపడుచున్నానని కేకలువేసి చెప్పెను.”**

**ఈ సన్నివేసాన్ని ఊహించండి!**

**ఆ వేడిని
మరియు దాని
జ్వాలలను
ఊహించండి!**



**కేవలం ఒక్క చుక్క నీటి
బొట్టు తన నాలుకకు
ఉపసమనం
కలుగజేయునా?**

వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా వున్న రోజుల్లో ఈ సంగతిని మీరు పరీక్షించండి. కాలుతున్నటువంటి ఎండా కాలంలో ఒక్క నీటి చుక్క మీ నాలుకపై వుంచి ఉపశమనం కలుగుతుందా చూడండి దీనిని ఊహించికుంటేనే చాలా హాశ్యాస్పదంగా వుంది !

తరువాత ఊహించండి ఈ ధనవంతుడు అక్షరాల అగ్ని జ్వాలల మధ్యలో తన పరిస్థితి ఏవిధంగా వుంటుందో, నీటి చుక్కలు తన నాలుకపై పడడం వలన అతను కొంతైనా ఉపశమనం పోందుకుంటాడా అని ఆలోచించండి.!

**ఇది సాహిత్య పరమైన భాషావిధానం కాకుంటే ఈ వాక్యభాగం యొక్క అర్థం యేమిటి?**

మనకు ఎప్పుడూ గుర్తుంటుంది మన ప్రభువు కూడా ఉపమాన భాషలలో మాట్లాడం క్రింది వాక్యంలో చదువుకుదాం.

**మత్తయి. 13:34,35**

**"నేను నా నోరు తెరచి ఉపమానరీతిగా బోధించెదను, లోకము పుట్టినది మొదలుకొని మరుగు చేయబడినసంగతులను తెలియజెప్పెదను".**

అవునండి ! యేసు ప్రభువు చెప్పిన అనేక ఉపమానాల ప్రారంభ వాక్య భాగాలను సరి పోల్చి చూద్దాం.

**లూకా. 15:11 లో** → "....ఒక మనుష్యునికి ఇద్దరు..."

**లూకా. 16:1 లో** → "... ఒక ధనవంతుని యొద్ద ఒక ..."

**లూకా. 19:12 లో** → ".... రాజకుమారుడొక రాజ్యము...."

**లూకా. 20:9 లో** → "..... ఒక మనుష్యుడు...."

**మనమేమి చూస్తున్నాం?**

అవును! ఒకే రకమైన భాషా విధానంలో అతను ఉపయోగించి ప్రారంభంచినట్లు మనం గుర్తించగలం.

కావున ఇది కూడా కచ్చితంగా యేసు ప్రభుగారి ఉపమానమేనని మనం గుర్తించగలం! చాలా తక్కువ మంది మాత్రమే ఇది వాస్తవంగా ఉపమానమని గుర్తించగలుగుతున్నారు.

**ఇది అందుకే యేసు ప్రభువారి రహస్యమైన ఉపమానంగా చెప్పవచ్చు.**


ఈ యొక్క ఉపమానములో ఉపమాన భావములు ఏమిటో ధ్యానించుకుందాం...

యేసు ప్రభువారు సూచించుచున్న విధంగా ధనవంతుడు మరియు లాజరు సూచిస్తున్నది రెండు విధములైన సమూహములను.

క్రింది వాక్యం నుంచి ప్రారంభించుకుందాం.

**లూకా. 16:19**

**"ధనవంతుడొకడుండెను. అతడు ఊదారంగు బట్టలును సన్నపు నార వస్త్రములును ధరించుకొని ప్రతిదినము బహుగా సుఖపడచుండువాడు."**



మన ప్రభువు ఇధేవిధంగా రెండు సమూహములను చాలా ఉపమానాలలో సూచిస్తున్నాడు కావున ఇది కాస్త అసాధారణమైనది కాదు.

ఉదాహరణకు:- లూకా. 15:11 నందు ఇద్దరు కుమారుల యొక్క ఉపమానం లేక తప్పిపోయిన కుమారుని ఉపమాణం అందరికి తెలిసినటువంటి, చాలా ప్రసిద్ధి చెందినది.

అదే విధంగా ఇచ్చట కూడా ధనవంతుడు సూచిస్తున్నాడు ఒక సమూహమునకు చెందిన వారిని.

## వారు ఎవరై వుండవచ్చు?



**యేసు ప్రభువారు ఇశ్రాయేలియుల దేశమును ఇచ్చట ఒక పద చిత్రముగా అలంకరించు తున్నాడు.**

యేసు ప్రభువారు ఎలా పదచిత్రంగా అలంకరించారో వాక్యాన్ని ధ్యానించుకొని చూద్దాం.

### "ఊదారంగు బట్టలు"



ఇచ్చుట ఊదారంగు రాజులు ధరించు వస్త్రముగా రాజరికాన్ని సూచిస్తుంది.

**యోహాను 19:2,3** లో యేసు ప్రభువారికి ఊదారంగు వస్త్రమును తొడిగించి,. **యూదుల రాజా** అని హేళనగా పిలువబడడం మనకు దీనిలో నిర్ధారణ అయ్యింది.

కాని ఇచ్చుట ఈ చిహ్నము ఇశ్రాయేలను జాతిగా గౌరవపరుస్తూ రాజరికమైన వాగ్దానాలలో వారు కప్పబడి యున్నారు లేక ధరించుకొనియున్నారు అని సూచిస్తున్నది. క్రింది వాక్యంలో చదువుకుందాం

**నిర్గమ. 19:5,6**

**"కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచినయెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్య మగు దురు. సమస్తభూమియు నాదేగదా. మీరు నాకు యాజక రూపకమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనము గాను ఉందురని చెప్పుము నీవు ఇశ్రాయేలీయులతో పలుకవలసిన మాటలు ఇవే అని చెప్పగా"**

అవునండి ఊదారంగు వస్త్రము ధరించి యుండడం దేవుని రాజ్య వాగ్దానాలతో ఇశ్రాయేలు కప్పబడియుండడాన్ని సూచిస్తున్నది.

కావున ఊదారంగు వస్త్రము వారినే చెప్పబడియున్నది.



## "మరియు సన్నపు నార వస్త్రములను"

**ప్రకటన. 19:8** లో సన్నపు నార వస్త్రములు నీతి క్రయలను తెలియపరుస్తున్నదని కనుగొనగలం.

**ప్రకటన. 19:8 - ........"నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను అవి పరిశుద్ధుల నీతి క్రియలు."**

వారి యొక్క నీతి మాట ప్రకారం లేదు..కాని వార్షిక ప్రాయశ్చిత దినము సమర్పణ వారి పాపముల కొరకు అర్పించినందున వీటి ద్వారా వారు నీతి మంతులుగా తేబడుతున్నారని క్రింది వాక్యంలో కూడా చదువుకుంటాం.

**లేవి. 16:29-31**

**"అందుకు అబ్రాహాము - వారియొద్ద మోషేయు ప్రవక్తలును ఉన్నారు వారి**



మాటలు వినవలెనని అతనితో చెప్పగా. అతడు – తండ్రివైన అబ్రాహామా, అలాగు అనవద్దు, మృతులలోనుండి యొకడు వారియొద్దకు వెళ్లిన పక్షమున వారు మారుమనస్సు పొందుదురని చెప్పెను. అందుకతడు – మోషేయు ప్రవక్తలును (చెప్పిన మాటలు) వారు విననియెడల మృతులలోనుండి యొకడు లేచినను వారు నమ్మరని అతనితో చెప్పెననెను.”

వారందరు దేవుని ముందర సాధారణంగాను (మాదిరిగాను) మరియు తాత్కాలికంగాను సమర్పించబడ్డారు అతనిని సమీపించుటకును మరియు ప్రార్థించుటకును.

అవును ఇశ్రాయేలీయులు సన్నపు నార వస్త్రములను ధరించుకొని యున్నారు.

**అవును! వారి పాపములు కప్పబడి దేవుని సన్నిధిలో ధరించుకొని యున్నారు.**

“ మరియు ప్రతిదినం దివ్యమైన వాటితో పోషింపబడుచున్నారు”

ఆహారమును మరియు భుజించుటను దేవుని యొక్క వాక్యం ఏవిధంగా సూచించుచున్నదో చూద్దాం.



**యిర్మియా. 15:16**

“నీ మాటలు నాకు దొరకగా నేను వాటిని భుజించితిని.... ”

**ఇశ్రాయేలు దేశం కన్నా మరి ఎక్కువగా యే దేశము దేవునికి ప్రియమైనదిగా మరియు దేవుని మాటలతోను ఆశీర్వాదములతోను వున్నది?**

అవును దీనిని మనం చాలా స్పష్టముగా చదువుకుంటాం.

**ద్వితియోపదేశాకాండం. 4:6-8,33**

**“ఈ కట్టడలన్నిటిని మీరు గైకొని అనుసరింపవలెను. వాటినిగూర్చి విను జనముల దృష్టికి అదే మీకు జ్ఞానము, అదే మీకు వివేకము. వారు చూచినిశ్చయముగా ఈ గొప్ప జనము జ్ఞానవివే చనలు గల జనమని చెప్పుకొందురు. ఏలయనగా మనము ఆయనకు మొఱ పెట్టునప్పుడెల్ల మన దేవుడైన యెహోవా మనకు సమీపముగానున్నట్టు మరి ఏ గొప్ప జనమునకు ఏ దేవుడు సమీపముగా నున్నాడు?. మరియు నేడు నేను మీకు అప్పగించుచున్న యీ ధర్మశాస్త్ర మంతటిలో నున్న కట్టడలును నీతివిధులునుగల గొప్ప జనమేది?. నీవు దేవుని స్వరము అగ్ని మధ్యనుండి మాటలాడుట వినినట్లు మరి ఏ జనమైనను విని బ్రదికెనా?.”**

అవునండి! ఇచ్చట దేవుని వాక్యమును ఎంతగానో పొందుకున్న ఇశ్రాయేలు దేశమునే సూచనగా ధనవంతుడు అని చెప్పబడియున్నది.
వాస్తవానికి పాత నిబంధన గ్రంథం మొత్తము మరియు ప్రవక్తల మాటలన్నియు వారి యొద్దనే బహిర్గతం చేయబడింది.!

యూదుల యుగ కాలమంతటిలోను, యెష్షయా నుంచి మలాకీ వరకు అందరు ప్రవక్తలనూ ఇశ్రాయేలుతో మాట్లాడడం కొరకు పంపబడినవారే.

నిజంగా వారు ప్రతిదినం (యూదుల యుగ మంతటిలో) దివ్యమైన వాటితో పోషింపబడ్డారు (దేవుని వాక్యం భుజించిరి) మరియు ప్రస్తుతం ఇశ్రాయేలు యొక్క ఆత్మీక మైనటువంటి ధనవంతులను క్రిందివాక్యంలో చూద్దాం.

**ఆమోసు. 3:2**

**“అదేమనగా భూమిమీది సకల వంశములలోను మిమ్మును మాత్రమే నేను ఎరిగియున్నాను గనుక మీరు చేసిన దోషక్రియలన్నిటినిబట్టి మిమ్మును శిక్షింతును.”**

అవునండి! దేవునిచే ఏర్పరచబడిన వంశము వారే.

ఆలోచించుడి భూలోకమంతటిలో ఆ వంశము మాత్రమే దేవునిచే ఎంపిక చేయబడి వున్నది.

ఇశ్రాయేలు గురించి ఇచ్చట కూడా చదువుకుందాం.

**రోమా. 3:1**

**“అట్లయితే యూదునికి కలిగిన ఆధిక్యమేమి? సున్నతివలన ప్రయోజనమేమి?”**

**అవును! యూదునికి ఉన్న ఆశీర్వాదమేమిటి?**

లేక

**యూదులకు కల్గిన గొప్పతనమేమి ?**

లేక

**యూదుల గొప్పతనములో వారి లాభ నష్టాల వివరాలు/జమా ఖర్చుల పట్టిక ఏమిటి?**



దీనికి జవాబును క్రింది వాక్యంలో చదువుకుందాం.

**రోమా. 9:4,5**

**“వీరు ఇశ్రాయేలీయులు స్వీకృతపుత్రత్వమును మహిమయు నిబంధనలును ధర్మశాస్త్ర ప్రదానమును అర్చనాచారాదులును వాగ్దానములును వీరివి. పితరులు వీరివారు శరీరమునుబట్టి క్రీస్తు వీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు ఆమెన్.”**

అవును! గొప్పతనము యొక్క సత్యమైన చిత్రము మరియు దేవుని వద్ద నుంచి ఆశీర్వాదములను ఇశ్రాయేలు వంశపు ఆత్మీయ గొప్పతనపు పూర్తి వివరం ఇది.

**వాస్తవానికి సమృద్ధియైన గొప్పతనాలు.**

అవును! వాస్తవంగా ఇశ్రాయేలు వంశమును ధనవంతునిగా సరిగ్గా చిత్రీకరించారు ఇచ్చట.

**అదే మనం చూస్తున్నాం, ఇశ్రాయేలు వంశపు వారిని ఒక పద చిత్రంగా అలంకరించుచున్నారు యేసు ప్రభువారు.**

**అయితే ఇప్పుడు ఆ దరిద్రుని సంగతి ఏమిటి?**

ఇతడు ఎవరిని లేక దేనిని సూచించు చున్నాడు? ఇప్పుడే చదువుకుందాం క్రింది వాక్యంలో.


**లూకా. 16:20,21**

**“లాజరు అను ఒక దరిద్రుడుండెను. వాడు కురుపులతో నిండినవాడై**

ధనవంతునియింటి వాకిట పడియుండి. అతని బల్లమీదనుండి పడు రొట్టెముక్కలతో ఆకలితీర్చుకొన గోరెను అంతేకాక కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను.”

**ఇచ్చట లాజరు అను పేరు కలిగిన ఈ దరిద్రుడు ఒక పద చిత్రముగా యూదులు కాని వారిని అనగా అన్యులను సూచించు చున్నది.**

ఒకరు అడుగ వచ్చు ఇది ఎలా అని?
ఉపయోగించినటు వంటి గురుతులలోనే సమాధానాన్ని చూడవచ్చును.



### “ఒక దరిద్రుడు”

దేవుని ఆశీర్వాదములను అన్యులు చాలా తక్కువగా కల్గియున్నారు వారికి ఆశీర్వాదమే లేదచట. పూర్తిగా పేదరికం కల్గియున్నారు.


### “కురుపులతో నిండిన వారై”

ఇది అన్యులలో పాపపు స్థితిని తెలియపరచునది. ఎక్కడైతే శుద్ధీకరమునకు మార్గము లేదో మరియు వారి పాపములకు ప్రాయశ్చిత్తము కనుగొనబడలేదో

అట్టి స్థితిని ఈ కురుపులు పాపక్షమాపన లేని స్థితిని, వారు ప్రస్తుతం వున్నటువంటి స్థితిని తెలియపరచుచున్నది.

## "ఇంటి వాకిట పడియుండి"

ఇశ్రాయేలు వంశము ఆశీర్వదించబడి మరియు ఆదరించబదియున్న ఇంటిలో నివసిస్తున్నారని సూచించుచుండగా అన్యులు అట్టి ఆదరణకు దూరముగా వున్నారని సూచించుచున్నది.



ధనవంతుని ప్రహరీగోడ సూచించుచున్నది న్యాయ నిబంధన/ ఒడంబడిక అని క్రింది వాక్యములో చూస్తూన్నాం.

### ఎఫెసీ. 2:14

**"ఆయన మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, పడగొట్టి, మన ఉభయులను ఏకముచేసెను."**

ఈ ముఖ ద్వారము లేక వాకిలి తలుపులు అనునది సున్నతి యొక్క ఒడంబడిక అని (ఆది. 17:12-14) యూదులుగా వుండాలని ప్రవేశించిన వారికి ఈ సున్నతి ద్వారముగా వున్నది. అయితే అన్యులు ఈ ప్రహరీ గోడకు మరియు ముఖ ద్వారమునకు బయటవున్నారు.

## "రొట్టముక్కలు"

ఇది కొంత దైవీక ఆశీర్వాదములను అన్యులు వెదకి యాచించిన దానిని మత్తయి. 15:25-28 లో యేసు మరియు కానానీయురాలైన స్త్రీల సంఘటనలో చూస్తాం.



## "కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను"

కురుపులు పాపక్షమాపణ పొందనటువంటి స్థితిని సూచించుచున్నది మనం ముందుగానే చూసాం. ఇప్పుడు కురుపులను నాకడం కొంతమట్టుకు సౌకర్యాన్ని లేక ఉపశమన్నాన్ని సూచించు చున్నది.

అదే ఇచ్చుట సూచించు చున్నది. అన్యులు కొంత ఉపశమనం వారి పాపమునుండి లేక ప్రాయశ్చిత్తము నుండి పొందుకున్నారని.

**ప్రస్తుతం కుక్కలు దేనిని సూచించుచున్నది?**



**లేవి. 11:27** లో కుక్కలు అపరి శుభ్రమైన జంతువుగా వున్నది.

కుక్కలు కురుపులను నాకెను అనునది అన్యులు తమ పాప ప్రాయశ్చిత్తమునకు అపవిత్రమైన చిహ్నముల ద్వారా అన్వేషించడాన్ని సూచించుచున్నది.

విగ్రహారాధన చేస్తుండడం మూడ నమ్మకాలను అనుసరించడం, పసి పిల్లలను బలి అర్పించడం, ఆలయ వ్యభిచరించడం మొదలైనవి......

అవును! ఇదే స్థితిలోనే అన్యులు వున్నారు క్రింది వాక్యంలో కొనసాగిద్దాం.

**లూకా. 16:22**

**"ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతల చేత అబ్రాహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనిపోబడెను. ధనవంతుడుకూడ చనిపోయి పాతిపెట్టబడెను".**

అవును! ఇచ్చట మరణము ముగింపును సూచించుచున్నది.

**ఏమి ముగించినది?**

ఇద్దరూ మరణించారు లేక యూదులకు వున్న ఆదరణ కాలము యూదుల యుగము ముగించింది.

అదేవిధంగా అన్యులకు కూడా నిరాధారణ కాలము ముగించినది సువార్తయుగము ప్రారంభంలో

**"లాజరు"**

ఇది సూచించుచున్నది అన్యులలో నుంచి సువార్తను అంగీకరించి మరియు క్రైస్తవులుగా మారి దేవునికి ప్రియమైన వారుగా ఎవరైతే వుంటారో వారిని సూచించుచున్నది.

**"అబ్రహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనిపోబడెను"**

**ఇదేమిటి?**

**మరి ఇది దేనిని సూచించుచున్నది?**

దీనిని చూసి అర్థం చేసుకుందాం.

## "దేవదూతలు"

ఆదిమ సంఘాల్లో అన్యులకు సువార్త చెప్పినటువంటి దూతలను సూచించుచున్నది. ప్రత్యేకముగా అపోస్తలులైన పేతురు, కొర్నేలి ఇంటిలో అన్యులకు ద్వారము తెరిచిన వాడు మరియు అపోస్తలుడైన పౌలు అన్యులకు ప్రత్యేకముగా ఏర్పరచుకున్నటువంటి అపోస్తలులు **(గలతీ. 2:8)**

మరియు ఎవరైతే ఇతన్ని కలుసుకున్నారో అనగా బర్నబా, తీతు, సీల మరియు లూకా మొదలైన వారిని సూచించుచున్నది.



## "అబ్రహాము రొమ్మున"

అనగా ఇది అబ్రహాము కుమారులుగా కావడాన్ని తెలియపరుస్తున్నది క్రింది వాక్యంలో చదువుకుంటాం.

**గలతీ. 3:7**

**"కాబట్టి విశ్వాస సంబంధులే అబ్రహాము కుమారులని మీరు తెలిసికొనుడి."**

మరియు అబ్రహాముకు వాగ్దాన ప్రకారం అనగా క్రీస్తు వారసులు.
(గలతీ. 3:16, 3:29)

**అప్పనండి! అన్యులకు కూడా క్రీస్తు యొక్క శరీర భాగములో అంగములుగా మారడానికి అపురూపమైనటువంటి అవకాశమునకు దృశ్యముగా వున్నది.**

తరువాత ఈ ధనవంతుని గూర్చి మనమేమి చదువుకున్నాం

"ధనవంతుడు కూడా చనిపోయి పాతిపెట్ట బడెను"

అని చదువుకున్నాం. ఇది యూదుల యుగాన్ని అనగా ఇశ్రాయేలీయుల అధరణ కాలాన్ని ముగింపును సూచించు చున్నది. మరియు ఈ వంశము ఏ విధంగా ఖననం చేయబడింది అనగా చూపునకు దూరమై పోయింది లేక పూర్తిగా అస్థిత్వాన్ని కలిగింది. అనగా క్రీ.శ 70 వ సంవత్సరం తరువాత ఆ యొక్క భూమిలో ఒక వంశముగా లేక పోయారు.

తరువాత భాగాన్ని కూడా చదువుకుందాం క్రింది వాక్యంలో.

లూకా. 16:23,24

"అప్పుడతడు పాతాళములో బాధపడుచు, కన్నులెత్తి దూరమునుండి అబ్రాహామును అతని రొమ్మున (ఆనుకొనియున్న) లాజరును చూచి. - తండ్రివైన అబ్రాహామా, నాయందు కనికరపడి, తన వ్రేలికొనను నీళ్లలోముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము నేను ఈ అగ్నిజ్వాలలో యాతనపడుచున్నానని కేకలువేసి చెప్పెను."



## ఇట్లనగా దీని అర్థమేమిటి?


క్రీ.శ 70 వ సంవత్సరం తరువాత ఇశ్రాయేలీయులు అన్ని దేశమునకు చెదరగొట్ట బడినది ఇట్టి ఇశ్రాయేలు వంశమును మరియు వారి స్థితిని తెలియ పరుస్తున్నది క్రింది వాక్యంలో కూడా మనం చదువుకోవచ్చు.

**జెకర్యా. 7:13,14**

**“కావున సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగానేను పిలిచినప్పుడు వారు ఆలకింపకపోయిరి గనుక వారు పిలిచి నప్పుడు నేను ఆలకింపను. మరియు వారెరుగని అన్య జనులలో నేను వారిని చెదరగొట్టుదును. వారు తమ దేశమును విడిచినమీదట అందులో ఎవరును సంచరింపకుండ అది పాడగును ఈలాగున వారు మనోహరమైన తమ దేశమునకు నాశనము కలుగజేసియున్నారు.”**

అవునండి! ఇది వారి శ్రమలను మరియు వారి ప్రాథమిక మానవ హక్కులును తిరస్కరించుట అనుటకు చిత్రముగా వున్నది.

### “అగ్నిజ్వాలలో యాతన పడు చున్నానని...”



అగ్ని అనునది న్యాయ తీర్పునకు చిహ్నముగా ఉన్నది. ఇది యేసు ప్రభువు చెప్పిన విధంగా ఇశ్రాయేలు ప్రజల మీదికి న్యాయ తీర్పు ప్రారంభ మైనదని క్రింది వాక్యంలో కూడా చదువుకుందాం.

**మత్తయి. 23:38**

**“ఇదిగో మీ యిల్లు మీకు విడువబడియున్నది:.”**

ఈ మాటలను ఇతను క్రీ.శ 33 వ సంవత్సరంలో తాను సిలువ మరణానికి అప్పగింపబడక ముందు చెప్పినటువంటి మాటలు ఇశ్రాయేలు దేశము మీద ఈ న్యాయతీర్పు వారంతట వారే దీని కొరకు అడిగినప్పుడు అని క్రింది వాక్యంలో చదువుకుందాం.

**మత్తయి. 27:25**

**“అందుకు ప్రజలందరు – వాని రక్తము మామీదను మా పిల్లలమీదను ఉండుగాకనిరి.”**

అవునండి! ఇశ్రాయేలు దేశము ఈ న్యాయతీర్పు మరియు శ్రమల ద్వారా క్రీ.శ 70 వ సంవత్సరం నుంచి వెళ్ళారు. మరియు అదే సమయము ముందు సువార్త యుగం అగ్ని ద్వారా కలుగుతున్నదని సూచించు చున్నది. అగ్ని న్యాయతీర్పునకు సూచనగా వున్నది క్రింది వాక్యంలో చదువుకుందాం.( యెషయా.66:15,16 )

**జెఫన్యా.3:8**

**కాబట్టి యెహోవా సెలవిచ్చు వాక్కు ఏదనగా నాకొరకు కనిపెట్టుడి, నేను లేచి యెరపట్టుకొను దినము కొరకు కనిపెట్టియుండుడి, నా ఉగ్రతను నాకోపాగ్ని అంతటిని వారిమీద కుమ్మరించుటకై అన్యజనులను పోగు చేయుటకును గుంపులు గుంపులుగా రాజ్యములను సమ కూర్చుటకును నేను నిశ్చయించుకొంటిని నా రోషాగ్ని చేత భూమియంతయు కాలిపోవును.**

### "కన్నులెత్తి దూరమునుండి అబ్రాహామును చూచి"

ఇది సూచించు చున్నది దేవుని యొక్క ఆధరణకు లేక ఇష్టమునకు దూరముగా నున్నామని వారు గుర్తించుటను సూచించు చున్నది. అబ్రాహాము ఇచ్చట దేవునికి సాదృశ్యముగా ఉన్నాడు.

అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలిగా సమర్పించడం, దేవుడు తన ఏకైక కుమారుని ఈ ప్రపంచ మానవాళి పాపము కొరకు సమర్పించడానికి సాదృశ్యముగా వున్నట్టు మనం చూస్తున్నాం.

### "అతని రొమ్మున ఆనుకొని ఉన్న లాజరును చూచి"

ఇది సువార్త యుగంలో క్రైస్తవుల అన్య దేశమంతటిపై దేవుని ఇష్టప్రకారం ఆశీర్వాదపు స్థితిని సూచించు చున్నది.

### "తన వ్రేలి కొనను నీళ్ళలో ముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము"

ఇది సూచించు చున్నది దేవునికి యూదులు చేయు ప్రార్థన అది క్రైస్తవ దేశమును ఏర్పరచువారు స్థిరపరచబడి మామీద దయ చూపించు లాగున లేక కాస్త సహాయం చేయులాగున అనగా ప్రత్యేకమైన గ్రామముగా గృహాలు కట్టుకోవడానికి, పాఠశాలలు, ఆరాధనకు కట్టుటకు స్థలాలు మొదలైనవాటి కొరకైన ప్రార్థనగా వున్నది.

కాని తరువాత మనం ఏవైతే చదువుకున్నామో దానికి ప్రతి స్పందనగా వున్నది. క్రిందివాక్యంలో చదువుకుందాం.

## లూకా. 16:25

**"అందుకు అబ్రాహాము - కుమారుడా, నీవు నీ జీవితకాలమందు నీకిష్టమైనట్టు సుఖమును అనుభవించితివి, అలాగుననే లాజరు కష్టమును అనుభవించెనని జ్ఞాపకము చేసికొనుము ఇప్పుడైతే వాడిక్కడ నెమ్మది పొందుచున్నాడు, నీవు యాతనపడుచున్నావు."**

**అవును! ఇది దేవుడు తానే పలికినటువంటి ఒక చిత్ర పదముగా వున్నది.**

దేవుడు ఎలా మాట్లాడుతాడు? ఇది ఆయన మాట ద్వారా సూచించుచున్నది.

దేవుని ప్రత్యుత్తరము దేవుని దైవిక ప్రణాళిక ఆయన మాటల్లో బయలు పడుతున్నది.

- యూదుల యుగం ఆశీర్వాదము లేక ఆధరణ యూదులకు మరియు శ్రమలు అన్యులకు.
- మరియు సువార్త యుగము అన్యులలో విశ్వసించిన వారికి ఆశీర్వాదము మరియు గుడ్డితనముగా వున్నటు వంటి వారికి శ్రమ.

తరువాత మనం చదువుకుందాం.

## లూకా. 16:26

**"ఇంతేకాక ఇక్కడనుండి మీ యొద్దకు దాట గోరువారు దాటి పోజాలకుండునట్లును, అక్కడివారు మాయొద్దకు దాటి రాజాలకుండునట్లును, మాకును మీకును మధ్య మహా అగాధముంచబడియున్నదని చెప్పెను."**

### ఇది దేనిని తెలియపరచు చున్నది?

ఇది మరలా ఏదో కొంత వున్నదని దేవుని మాటల్లో వుంది.

అది యూదులలోను మరియు క్రైస్తవులలోను యూదత్వమని మరియు క్రైస్తవ్యం అని వారి మధ్యలో వేరు పరచ బడడాన్ని సూచించుచున్నది.

## "మహా అగాధం ఉంచబడియున్నది."

అనగా ఒక అడ్డంకి లేక అవరోధం.

**ఇది దేనిని సూచించు చున్నది?**

ఇది యేసుపై యూదులలోను నమ్మకం లేనితనం అతన్ని నమ్మి అంగీకరించిన వారికి మధ్యవున్న అపనమ్మకమనే అగాధం.



వారు యేసు ప్రభువుని అంగీకరించి వారికున్న హద్దును దాటి ఆశీర్వాదము వైపు రాలేరు.

అబ్రాహాము యొక్క మాటల్లో ఇంకా ఏమి సూచించుచున్నదో చూద్దాం.

## "ఇక్కడ నుండి మీ యొద్దకు దాటగోరువారు దాటి పోజాల కుండునట్లును.. ."

ఇది తెలియ పరుస్తున్నది అసమర్ధత, ఇశ్రాయేలు దేశమును వారి న్యాయవిధుల బందకం నుంచి విడిపించుటకు క్రైస్తవులు బోధించడంలో అసమర్ధత తెలియపరుస్తున్నది.

ఉదాహరణకు గలతి.3:1 లో – ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను? సిలువవేయబడినవాడైనట్టుగా యేసు క్రీస్తు మీ కన్నులయెదుట ప్రదర్శింపబడెనుగదా!

## అక్కడి వారు (ధనవంతుని వద్దనుంచి) మా యొద్దకు దాటి రాజాల కుండునట్లు...

ఇది సూచించుచున్నది వాస్తవమైనది యూదులు మరియొక దైవ విధిని మరియు మోషేను, న్యాయమును అనుసరించారు. యేసును వారు తిరస్కరించి వారెప్పటికి కనీసం గుర్తించను కూడా లేదని క్రింది వాక్యంలో చదువుకుందాం.

యోహాను.9:28,29 – "అందుకు వారు – నీవే వాని శిష్యుడవు, మేము మోషే శిష్యులము దేవుడు మోషేతో మాటలాడెనని యెరుగుదుము గాని వీడెక్కడినుండి వచ్చెనో యెరుగమని చెప్పి వాని దూషించిరి."

**అవును! వాస్తవంగా అచ్చట పెద్ద అగాధము వున్నది.**

తరువాత వాక్య భాగం చదువుకుందాం.

### లూకా.16:27-31

"అప్పుడతడు – తండ్రీ, ఆలాగైతే నాకయిదుగురు సహోదరులున్నారు. వారును ఈ వేదనకరమైన స్థలమునకు రాకుండ వారికి సాక్ష్యమిచ్చుటకై నా తండ్రి యింటికి వాని పంపవలెనని నిన్ను వేడుకొనుచున్నాననెను. అందుకు అబ్రాహాము – వారియొద్ద మోషేయు ప్రవక్తలును ఉన్నారు వారి మాటలు వినవలెనని అతనితో చెప్పగా. అతడు – తండ్రివైన అబ్రాహామా, ఆలాగు అనవద్దు, మృతులలోనుండి యొకడు వారియొద్దకు వెళ్లిన పక్షమున వారు మారుమనస్సు పొందుదురని చెప్పెను. అందుకతడు – మోషేయు ప్రవక్తలును (చెప్పిన మాటలు) వారు విననియెడల మృతులలోనుండి యొకడు లేచినను వారు నమ్మరని అతనితో చెప్పెననెను."

అవును! ఇది ఇశ్రాయేలు వంశము సువార్త యుగంలో నిస్సహాయ స్థితిని తెలుపుతున్నది.

**"నా ఐదుగురు సహోదరులు వున్నారు."**

ఇది ఇశ్రాయేలు వంశములోని పదిగోత్రములను తెలుపుచున్నది ధనవంతుడు రెండు గోత్రమును అనగా యూదా వంశమును తెలిపిన విధముగా.

ఈ సంగతులను క్రింది వాక్యంలో చదువుకుందాం.

## 2 దిన:11:1-4

**"రెహబాము యెరూషలేమునకు వచ్చినప్పుడు ఇశ్రాయేలువారితో యుద్ధము చేయుటకును, రాజ్యమును తనకు మరల రప్పించుకొనుటకును అతడు యూదావారిలో నుండియు బెన్యామీనీయులలోనుండియు ఏర్పరచబడిన యుద్ధ శాలులను లక్ష యెనుబది వేలమందిని సమకూర్చగా. దైవజనుడైన షెమయాకు యెహోవా వాక్కు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను. నీవు యూదారాజును సొలొమోను కుమారుడునగు రెహబాముతోను, యూదా యందును బెన్యామీనీయుల ప్రదేశమందును ఉండు ఇశ్రాయేలు వారందరితోను ఈ మాట ప్రకటించుము. ఈ కార్యము నావలన జరుగుచున్నదని యెహోవా సెలవిచ్చుచున్నాడు గనుక, బయలుదేరకుండను మీ సహోదరులతో యుద్ధము చేయకుండను మీరందరును మీ మీ యింద్లకు తిరిగి పోవుడి అని చెప్పెను. కావున వారు యెహోవా మాటలు విని యరొబాముతో యుద్ధము చేయుట మాని వెళ్లిపోయిరి.**


అవును! సొలొమోను రాజు మరణించిన తరువాత పన్నెండు గోత్రముల ఇశ్రాయేలు వంశము రెండు భాగములుగా విభాగింపబడి

- **యూదా మరియు బెన్యామీను గోత్రములు మాత్రము ఒకటిగా యూదా వంశముగాను**
- **మిగిలిన పదిగోత్రములు ఇశ్రాయేలు వంశముగాను విభాగించబడెను**

కావున ప్రస్తుతం ఇచ్చట ధనవంతుడు ఈ రెండు గోత్రములు కలిగిన యూదా వంశమును సూచనగా,
మిగిలిన పది గోత్రములు **'ఐదుగురు సహోదరులను'** కచ్చితంగా ఇశ్రాయేలు వంశమును సూచించుచున్నది.

**"మోషేయు ప్రవక్తలను"**

ఇది పాత నిబంధన గ్రంథమును పరిశీలించుటను సూచించుచున్నది.



యేసు ప్రభుకు సాక్ష్యంగా అనగా అతను ఎలా శ్రమ అనుభవించారు మరియు మరణించారు, మొదటిలోను తరువాతను అతనెలా మహిమను పొందుకున్నాడు, మరియు అతని రాజ్యమును గూర్చి **యెషయా.53** వ అధ్యాయంలోను, **కీర్తనలు.22** వ అధ్యాయంలోను పొందుపరచబడి ఉన్నది.

అవును! యూదులు యేసు ప్రభువును గుర్తించనూ లేదు మరియు వారు ఆయనను అంగీకరించనూ లేదు.

**"మృతుల్లో నుండి ఒకడు వారి యొద్దకు వెల్లిన యెడల."**

ఇది యేసు ప్రభువును సూచించడము లేదుకాని జ్ఞాపకముంచుకొనండి ఇది సూచన భాష మరియు ఉపమాన భాషయే కాని రచన భాష కాదు(వాచ్యార్థం కాదు).

ఇచ్చట మరణించబోతున్నది ఎవరు మరియు మృతులలో నుంచి లేచునది ఎవరు అని సూచించబడింది?

దీనికి సమాధానం క్రింది వాక్యంలో చూదదం.

**ఎఫెస్సీ.2:1**

**"మీ అపరాధములచేతను పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడ బ్రదికించెను."**

అవునండి! ఇది క్రైస్తవులకి మరియు అన్యులలోని క్రైస్తవులకి అనగా ప్రపంచం ప్రస్తుతం వరకు వున్నటువంటి మరణ స్థితి నుంచి లేచిన వారికి అనుసందానమైన వాక్యమై యున్నది (లూకా.9:60) అందువలన ఇశ్రాయేలు వంశమును మారుమనస్సు పొందడానికి లేక ఎప్పుడైనా రక్షంచడానికి సువార్త ప్రకటించే క్రైస్తవులు లేరు.

**కావున ఇశ్రాయేలునకు సంభవించునది ఏమి?**

దీనికి సమాధానం క్రింది వాక్యంలో చదువుకుందాం.

**రోమా. 11:25-27**

**"సహోదరులారా, మీ దృష్టికి మీరే బుద్ధిమంతులమని అనుకొనకుండునట్లు ఈ మర్మము మీరు తెలిసికొన గోరుచున్నాను. అదేమనగా అన్యజనులు సంపూర్ణముగా ప్రవేశించువరకు ఇశ్రాయేలుకు కఠిన మనస్సు కొంతమట్టుకు కలిగెను. వారు ప్రవేశించునప్పుడు. విమోచకుడు సీయోనులోనుండి వచ్చియాకోబులోనుండి భక్తిహీనతను తొలగించును నేను వారి పాపములను పరిహరించినప్పుడునా వలన వారికి కలుగు నిబంధన ఇదియేఅని వ్రాయబడినట్టు ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడుదురు."**

అవునండి! ఇశ్రాయేలు ప్రజలందరు రక్షంపబడుదురని మనం చదువుకున్నాం.

సంఘము యొక్క రక్షణ తరువాత అనుసరిస్తుంది... ఇశ్రాయేలు రక్షణ. ఇది దేవుని ప్రణాళికలో రెండు లక్షణాలు కలిగి వుండడాన్ని తెలియ పరుస్తున్నది.

సంఘము యొక్క ముగంపు తరువాత ఇశ్రాయేలీయుల అపనమ్మకం మరియు గ్రుడ్డితనము తొలగింపబడును.

**కావున ఈ ఉపమానము రెండు మార్గములను మరియు రెండు యుగములలో వారి స్థితిని గుర్తిస్తున్నది.**

యేసు ప్రభువు వారు రెండు యుగాల మధ్యలో అనగా యూదుల యుగం ముగింపుకు మరియు సువార్తయుగం ప్రారంభానికి మధ్య కలయికల్లో నిలబడి మాట్లాడినట్లు లేక చెప్పినట్లున్నాడు.

అవును! ఇది రెండు యుగాల కథ అదే విధంగా సహెూదరులారా, **మానవ ఆత్మకు** సంబంధించిన వాక్యము లేనే లేదు అని గుర్తించగలరు.

మానవుని **ఆత్మ** ధ్యానము పరిశుద్ధ గ్రంథ సత్యములో ఇది ముగింపుగా వుంది. **యెహెజ్కేలు. 18:4** ....మరియు క్రింది వాక్యంలో చూద్దాం.

కీర్తనలు. 22:29

"భూమిమీద వర్ధిల్లుచున్నవారందరు అన్నపానములు పుచ్చుకొనుచు నమస్కారము చేసెదరుతమ ప్రాణము కాపాడుకొనలేక మంటిపాలగువారందరు ఆయన సన్నిధిని మోకరించెదరు"

**అవును! అందరి మానవ ఆత్మలు మరణిస్తుంది.**

## తరువాత నరకమంటే ఏమి?

గుర్తుంచుకోండి పరిశుద్ధ గ్రంథములో చాలా ఎక్కువగా నరకం వుంది.

**వచ్చే తరగతులలో నరకం గూర్చిన సత్యాలను ధ్యానించు కుందాం.**

**.....ఆమెన్.....**




For Private Circulation Only

NOT FOR SALE

For more Subjects contact: 9244208043, 9701462845.  E-mail: selva_1874@yahoo.co.in